# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 06-04-2016**

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికారుల అవసరం ఎంతో ఉందని, ఉద్యోగుల విభజనను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు డిఓపిటి అధికారులను కోరారు. డిఓపిటి కార్యదర్శి సంజయ్ కొఠారి, సంయుక్త కార్యదర్శి అర్చనా వర్మ, డైరెక్టర్ మిస్ కిమ్ బుధవారం క్యాంపు కార్యాలయంలో సిఎంను కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిందని చెప్పారు. ఉద్యమ సందర్భంగా తెలంగాణ యువకులు తమ ఉద్యోగాలు తమకే దక్కాలని కోరుకున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగుల విభజన జాప్యం జరగడం వల్ల పరిపాలనలో చిక్కులు వస్తున్నాయని సిఎం అన్నారు. దీనికి కొఠారి బదులిస్తూ, విభజన తర్వాత ఉద్యోగుల విభజన అంశాన్ని ముఖ్యమైందిగా తీసుకున్నామన్నారు. ఇప్పటి దాకా జరిగిన కసరత్తులో 92 శాఖల్లో దాదాపు 84 శాతం ఉద్యోగుల విభజన జరిగిందని, ఆగస్టు నాటికి వందశాతం పూర్తి చేస్తామని చెప్పారు.

తెలంగాణకు ఐఎఎస్, ఐపిఎస్ ఉద్యోగుల కొరత ఉన్నందున 30శాతం అదనంగా ఉద్యోగులను కేటాయించినట్లు గుర్తు చేశారు. ప్రతీ నెలకోసారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో సమావేశమై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, ఇతర అధికారులు చక్కని సహకారం అందిస్తున్నారన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**